# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 5 డిసెంబర్ 2023 | 16 పేజీలు


## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న కరీంనగర్ కలెక్టర్



2లో...



## ఘాటెక్కిన ఉల్లి ధర

2 లో..

### తగ్గిన దిగుబడితో పెరిగిన ధర

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఒకవైపు నిత్యావసర వస్తువులు, మరో వైపు కూరగాయల ధరలు నింగినంటడంతో ప్రజలపై భారం పడింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా సామాన్యులకు అందుబాటులో లేవు. వారి జీవనం భారమైంది. పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉల్లిగడ్డల ధరలు కూడా నింగినంటడంతో ఇబ్బందులు తప్పడం లేదు. సామాన్యులకు మరింత ఇబ్బందిగా మారింది.

## ఎట్టకేలకు మ్రోగిన సింగరేణి ఎన్నికల సైరన్




2 లో..

- ఆరు సంవత్సరాల తరువాత జరుగుతున్న ఏడవ ఎన్నిక
- ఓటర్ల సంఖ్య 39,748, ఈ నెల 27న ఎన్నికలు
- ప్రచారానికి సై అంటున్న కార్మిక సంఘాల నేతలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో ఆరు సంవత్సరాల తరువాత కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు జరపాలని యాజమాన్యం, కార్మిక సంఘాలు, కేంద్ర కార్మిక శాఖ అధికారులు ఏకాభిప్రాయానికి వచ్చారు. 2017 అక్టోబర్ నెలలో జరిగిన ఎన్నికలలో స్పష్టమైన కాలపరిమితి లేని కారణంగా ఏడవ సారి జరగాల్సిన ఎన్నికలకు అనేక అవంతరాలు జరిగాయి.

## కేటిఆర్‌ని కలిసిన జిల్లా బిఆర్ఎస్ నాయకులు

8లో...



## జమ్మికుంట పత్తి వ్యాపారులకు.. మావోయిస్టుల హెచ్చరికలు

- ప్రభుత్వ ధరకంటే.. 300 - 500 తక్కువ కొనుగోలు చేస్తున్నారు
- సిండికేట్ వ్యాపారం మానుకోవాలి.. మావోయిస్టు కార్యదర్శి వెంకటేష్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ కాటన్ మార్కెట్‌లో పట్టణానికి చెందిన బడా వ్యాపారులు సిండికేట్‌గా మారి పత్తి, వరి మద్దతు ధరలకంటే క్వింటాల్‌కు 300-500 రూపాయల వరకు రైతులను నిట్టనిలువున దోచుకుంటున్నారని, దోపిడి మానకపోతే.. తీవ్ర పరిణామాలు తప్పవని, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) జెఎండబ్ల్యూపి డివిజన్ కమిటీ కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ సోమవారం జమ్మికుంట విలేకరులకు పంపిన లేఖలో పేర్కొన్నారు. 2లో...



# ఎట్టకేలకు మ్రోగిన సింగరేణి ఎన్నికల సైరన్

మొదటి పేజీ తురువాయి..

గెలిచిన కార్మిక సంఘం రెండు సంవత్సరాల కాలపరిమితి అనిఅ టు యాజమాన్యం, కేంద్ర కార్మిక శాఖ అధికార వర్గాలు వాధిస్తున్నారు. అప్పటి వరకు ఉన్న మాదిరిగా నాలుగు సంవత్సరాలపాటు కొనసాగాలని, ఎన్నికలలో గెలుపొందిన టిబిజికెఎస్ నాయకులు పట్టుబట్టారు. ఆ తరువాత కరోనా లాంటి మహమ్మారి వ్యాధులు రావడం వలన కాలపరిమితి కూడా పెరిగింది. ఆ తరువాత కొన్ని జాతీయ కార్మిక సంఘాలు రాష్ట్రంలో హైకోర్టును ఆశ్రయించారు. తదనంతరం కోర్టు సూచనల మేరకు షెడ్యూల్ ప్రకటించారు. ఆ తరువాత రాష్ట్ర శాసన సభ ఎన్నికల కోసం సింగరేణి ఎఇన్నకలను షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని ఆర్ఎల్‌సి కార్యాలయంలో ఇది వరకు నామినేషన్లలో పాల్గొన్న సంఘాల ప్రతినిధులను ఆహ్వానించారు. సింగరేణిలో అయిదు జాతీయ కార్మిక సంఘాలతోపాటు టిబిజికెఎస్, విప్లవ కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు



పాల్గొన్నారు. కార్మిక శాఖ అధికారులు పాల్గొని ఓటర్ల జాబితాను కార్మిక సంఘాల ప్రతినిధులకు ఇచ్చారు. డిసెంబర్ 27వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని అందరూ నిర్ణయం తీసుకున్నారు. ఇక సింగరేణి బొగ్గు గనులపై ఎన్నికల ప్రచారం ప్రారంభం కానుంది.

# జమ్మికుంట పత్తి వ్యాపారులకు.. మావోయిస్టుల హెచ్చరికలు

మొదటి పేజీ తురువాయి..

పూర్తి వివరాల్లోకి వెళ్తే తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి జమ్మికుంట ప్రాంతంలో వ్యాపారులు విత్తన పంటలకు అనువైన భూములు ఉన్నాయని, ఈ రాష్ట్రాన్ని విత్తనాల హాబ్ రాష్ట్రంగా చేస్తామని ప్రభుత్వం ప్రకటించి, బహుళజాతి కంపెనీల లాభాల కోసం పంటలు పండించే రైతన్నలను నిలువున దోచుకుంటున్నారని మావోయిస్టు కార్యదర్శి తన లేఖలో పేర్కొన్నారు. రైతులు గతంలో సహాజ విత్తనాలు పంటలు పండించేవారన్నారు. లాభాలు వస్తాయన్న ఆశతో రైతులు సహాజ విత్తనాల పంటను మరిచిపోయారన్నారు. బహుళ జాతి కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుని, వాణిజ్య పంటలు, సీడ్ పంటల వైపు మొగ్గుచూపి, రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారని లేఖలో పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి రైతులు బ్యాంకుల్లో అప్పులు తీసుకుని, వడ్డీలు కట్టలేక ప్రభుత్వ సబ్సిడిలు రాక, రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పేద, మధ్య తరగతి రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద, ఆడ్తివ్యాపారుల వద్ద నూటికి 3-5 రూపాయల వరకు వడ్డీకి తీసుకుంటున్నారని, ఫర్టిలైజర్ షాపు యజమానులు ఫెస్టిసైడ్ ధరలను ఎంఆర్‌పిల కంటే అధిక ధరలు వేసుకుని రైతుల దోచుకుంటున్నారని లేఖలో ఆవేదన వ్యక్తం చేసారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక, అప్పులపాలైన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కొంతమంది భూములను అమ్ముకుంటున్నారని మావోయిస్టు కార్యదర్శి వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. రైతులు పండించిన వరి, పత్తి పంటలను మార్కెట్‌కు తీసుకుపోతే వ్యాపారులు తేమ, ఇసుక, తాలు పేరిట 2-5 కిలోల వరకు తరుగు తీస్తున్నారని వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. పత్తి పంటను మార్కెట్‌కు తీసుకువెళ్లిన రైతులకు ప్రభుత్వ రంగ సంస్థయైన సిసిఐ అధికారులు కొనుగోలు చేయకుండా నామమాత్రంగా ఒకరిద్దరు రైతులు తెచ్చిన పత్తిని సెలక్ట్ చేసుకుని, అంతంత మాత్రంగా కొనుగోలు చేసి, పత్తి మిల్లుల వ్యాపారులకు సిండికేట్‌గా మారి కట్టబెడుతున్నారని, క్వింటాల్‌కు 300-500 రూపాయల వరకు రైతులను దోచుకుంటున్నారని వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. జమ్మికుంటకు చెందిన పత్తి ఖరీదుదారులైన పలువురు కాటన్ వ్యాపారులు రైస్ మిల్లుల వ్యాపారులు సిండికేట్‌గా మారి, రైతులను నిలువున దోచుకుంటున్నారని, దోపిడిని మానుకోవాలని మావోయిస్టు కార్యదర్శి వెంకటేష్ తన లేఖలో హెచ్చరించారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో మిల్లు యజమానులు సిండికేట్‌గా మారి, రైతుల నుండి నూటికి 20రూపాయల వరకు హామాలీ చార్జిలు సైతం రైతుల నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్నారని,



రైతుల ఆర్థిక అవసరాలను అసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు పెద్ద మొత్తంలో క్యాష్ కటింగ్‌కు పాల్పడుతున్నారని వెంకటేష్ ఆరోపించారు. రైతులు వరిధాన్యం కొనుగోళ్లలోను, పత్తి కొనుగోళ్లలోను సిండికేట్‌గా మారిన వ్యాపారులపై మోసాలకు వ్యతిరేకంగా పోరాడాలని వెంకటేష్ పిలుపునిచ్చారు. జమ్మికుంటలో ఉన్న రైస్ మిల్లులు, కాటన్ మిల్లు వ్యాపారులు, చిన్న మిల్లులతో సిండికేట్‌గా మారి, రాజకీయ నాయకులకు, అధికారులకు కమీషన్లు ఇచ్చి, వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు ఏ వర్గం సంపోర్టు లేకపోవడంతో మిల్లుల వద్దకు ధాన్యం, పత్తి తీసుకువెళ్లిన అక్కడ సైతం 2-10 కిలోల వరకు కట్ చేస్తున్నారని వెంకటేష్ లేఖలో పేర్కొన్నారు. అమాయకపు రైతులను మోసం చేస్తున్న వ్యాపారులు వారి పద్దతులు మార్చుకోవాలని లేనిపక్షంలో రైతుల ఆగ్రహానికి గురికాకతప్పదని మావోయిస్టు కార్యదర్శి వెంకటేష్ తన సుదీర్ఘ లేఖలో హెచ్చరించారు.

# ఘాటెక్కిన ఉల్లి ధర

మొదటి పేజీ తురువాయి..


ఈ ఏడాది ఆశించిన వర్షాలు కురవకపోవడంతో ఉల్లి సాగు ఆశించిన ఎకరాల్లో చేయలేదు. దీంతో దిగుబడి తగ్గి ధర పెరిగింది. అక్టోబర్ మాసంలో కేజి ఉల్లి ధర రూ. 15 పలకగా ప్రస్తుతం రూ. 50 నుండి రూ. 60లకు చేరుకుంది. ఉల్లి సాగు తగ్గడంతో పక్క రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మహారాష్ట్ర నుండి దిగుమతి అవుతుండడంతో ఉల్లి ధరలకు రెక్కలొచ్చాయి. వంటకాలు ఉల్లి లేకుండా చేయరు. ఈ క్రమంలో ధరలు పెరగడంతో ఉల్లి వాడకం కూడా తగ్గిస్తున్నారు. హోల్‌సేల్ వ్యాపారులు మహారాష్ట్ర నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కెజి ఉల్లి రూ. 50 - 60 ధర పలకడంతో పాలుపోని స్థితిలో ప్రజలు ఉన్నారు. కిరాణ దుకాణాల్లో కూడా అధిక ధరలకు ఉల్లి అమ్ముతున్నారు. మార్కెట్‌లో అదే పరిస్థితి నెలకొంది. ఉల్లి సాగు విస్తీర్ణం పెరిగి ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తే తప్ప ఉల్లి ధరలు తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే ధరలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు.

# బిఆర్ఎస్‌కు గుణపాఠం నేర్పిన ప్రజలు

**- పట్టణాధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్**

**చొప్పదండి ప్రభాతవార్త:**

ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించి బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం నేర్పారని కాంగ్రెస్ పార్టీ పట్టణాశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్ అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత రెండు పర్యాయాలు పాలించిన బిఆర్ఎస్ సర్కారుపై ప్రజలు విసుగు చెందారని అందుకే కాంగ్రెస్ పార్టీకి పట్టెం కట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను పక్కా అమలు చేస్తుందని ప్రజలకు ఆ పథకాలను చేరువయ్యేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేస్తారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యంను బారీ మేజార్టీతో గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, ఎస్ సిసెల్ జిల్లా ఉపాధ్యాక్షులు కడారి శంకర్,జిల్లా బిసి సెల్ ఉపాధ్యాక్షులు గుర్రం రమేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ మునిగాల సుదీష్ణ సుధాకర్ గౌడ్, నాయకులు నిజానపురం చందు, మావురం రాములు, మునిగాల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న కరీంనగర్ కలెక్టర్



**మల్యాల, ప్రభాత వార్త:** రంగ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో కలెక్టర్‌కి స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ముత్తారం, ప్రభాతవార్త.



కాంగ్రెస్ నాయకులపై దాడి చేసిన ముత్తారం సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, అతని అనుచరులపై ముత్తారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపిన వివరాల ప్రకారం మైదంబండ పంచాయతీ పరిధిలోని సర్వారం గ్రామానికి చెందిన పెయ్యల పోశం కాంగ్రెస్ పార్టీ గెలుపును పురస్కరించుకొని గ్రామంలో సంబురాలు జరుపుకుంటుండగా, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, జంగా వెంకట్ రెడ్డి, చీరాల కుమార్, కాపు ప్రతాప్ రెడ్డి, చీరాల శ్రీను, సోలేటి సంతు అక్కడికి వచ్చి అతనిపై దాడి చేశారని పోశం పోలీస్ స్టేషన్‌లో ఆదివారం రాత్రి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు.

**గెలుపును జీర్ణించుకోలేక దాడి...**

కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంథని ఎమ్మెల్యేగా గెలుపొందడాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ కార్యకర్తలపై బిఆర్ఎస్ నాయకులు దాడి చేయడం అమానుషమని మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం అన్నారు. సోమవారం సర్వారంలో జరిగిన ఘటనపై ఆయన గాయపడ్డ బాధితునితో కలిసి విలేకరులతో మాట్లాడారు. మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు 5వ సారి గెలుపొందడం జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేయడం సరికాదని, ఇలాంటి చర్యలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెలుకల జితేందర్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్ అధ్యక్షులు కెసిఆర్‌ను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఎర్రవెల్లిలోని ఫాంహౌస్‌లో సోమవారం భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వారికి రెండోసారి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

**- అన్ని పార్టీలను కలుపుకొని సమస్యలు పరిష్కరిస్తాం**

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల, మహంకాళి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, కార్పొరేటర్ మహంకాళి స్వామి హామీ ఇచ్చారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమ పార్టీ అభ్యర్థి రాజ్ ఠాకూర్‌పై నమ్మకంతో ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలకు ముందు పార్టీ ఇచ్చిన వాగ్దానాలతోపాటు ఆరు గ్యారెంటీలను అమలు పరిచేందుకు కృషి చేస్తామని అన్నారు. ఏ వర్గం ప్రజలను కూడా ఇబ్బందులకు గురి చేయబోమని, ప్రజాస్వామ్య యుతంగా పరిపాలన కొనసాగేలా చూస్తామని అన్నారు. నిరుద్యోగ, ఉపాధి కల్పనకు ప్రయత్ని స్తామని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలుపుకొని ముందుకె ళ్తామని, ఈ ప్రాంతం నుంచి సిఎస్ఆర్, డిఎంఎఫ్‌టి నిధులు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా ఈ ప్రాంత అభివృద్ధికి వెచ్చించేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులకు అందేలా చూస్తామని అన్నారు. అన్ని రంగాల్లో రామగుండంను అభివృద్ధి చేసేందుకు సాయ శక్తుల కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. విలేకరుల సమావేశంలో నాయకులు కాల్వ లింగస్వామి, ఎం.రవికుమార్, ముస్తాఫా, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్, యుగంధర్, బొమ్మక రాజేష్, అరుణ్ కుమార్, విజయ్ పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే విజయం సాధించాం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



మంథని రామగుండం నియోజక వర్గం అసెంబ్లీ ఎన్నికలలో సమష్టి కృషితోనే విజయం సాధించామని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్‌లు అన్నారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన వారం దరికీ అందేలా కృషి చేస్తామని అన్నారు. గెలుపుతో బాధ్యత పెరిగిందని, ప్రజల మధ్యనే ఉంటూ వారి మన్నన పొందే విధంగా పాలన కొనసాగి స్తామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మూడు అసెంబ్లీ సీట్లు గెలిచి, క్లీన్ స్వీప్ చేసిందని అన్నారు. ఒకసారి గెలిస్తే మూడు సార్లు గెలిచే విధంగా మంచి ప్రవర్తనతో కలిసికట్టుగా పైరవీలకు తావు లేకుండా నీతి నియమాలతో ప్రజల మధ్యనే ఉంటూ పని చేస్తామని అన్నారు. కాలనీ ఐదు డివిజన్‌లలో రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు 7వేల పైన ఓట్లు పోలయ్యాయని, వారి విజయానికి సహకరించిన కాలనీ ప్రజలకు రుణ పడి ఉంటామని అన్నారు. శ్రీధర్‌బాబు, మక్కాన్‌సింగ్‌లకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన కార్మికులకు, ప్రజలకు, నాయకులకు కృతజ్ఞతతో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మార్క రాజు, చాట్ల సదానందం, మల్రెడ్డి తిరుపతి రెడ్డి, రమేష్ రెడ్డి, పోగుల వీరారెడ్డి, యాదగిరి తిరుపతి, అనుమ రాములు, మోతుకు అవినాష్, ఓదెల కుమార్, సారయ్య నాయక్, పూజారి రాకేష్, బండారు సునీత, వనతి, భారతి తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు ప్రతిమ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని వికాస్ రావు పరామర్శ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వంగ నవీన్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అదేవిధంగా మరో యువకుడు గణేష్ ప్రమాదంలో గాయపడ్డాడు. మృతి చెందిన నవీన్ కుటుంబ సభ్యులను, గాయపడ్డ గణేష్‌ను, వారి కుటుంబ సభ్యులను ప్రతిమ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని వికాస్ రావు సోమవారం పరామర్శించారు. అదేవిధంగా నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త, 128వ బూత్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి తల్లి కాసరపు అమృతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబాన్ని చెన్నమనేని వికాస్ రావు దీపలు పరామర్శించారు. వారి వెంట చందుర్తి సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ తిరుపతి, బిజెపి మండల అధ్యక్షుడు రాకేష్, గంగరాజు, సాగర్, బిజెపి కార్యకర్తలున్నారు.

## ఓసిపి Iలో కాంగ్రెస్ గెలుపు సంబరాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఓసిపి 1 సైట్ ఆఫీస్ మొదటి షిఫ్ట్ కార్మికులతో ఐఎన్‌టియుసి కేంద్ర నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, ఫిట్ కార్యదర్శి గునిగంటి వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గెలుపు సంబురాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి కోల్‌బెల్ట్ ప్రాంతంలోని ప్రజలందరూ కాంగ్రెస్‌ను ఆదరించి గెలిపించడమే కాకుండా మంథనిలో శ్రీధర్‌బాబును, కార్మిక క్షేత్రం రామగుండంలో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌లను అత్యధిక మెజారిటీతో గెలిపించిన సింగరేణి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, సహకరించిన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపి, అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. అదేవిధంగా ఈ నెల 27న జరుగబోయే సింగరేణి కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో కార్మికుల సమస్యలను, సౌకార్యలను నూతనంగా ఏర్పాటయ్యే కాంగ్రెస్ ప్రభుత్వ తోడ్పాటుతో ఐఎన్‌టియుసి నాయకులు జనక్ ప్రసాద్ నాయకత్వంలో పని చేస్తున్న సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్‌ను ఆదరించి, గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలిపాక నర్సయ్య, చంద్రయ్య, సమ్మయ్య తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

## నిరాధారమైన ఆరోపణలు సరికాదు

**- న్యాయవాదిపై దాడిని ఖండించిన కాంగ్రెస్ లీగల్ సెల్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



న్యాయవాది ఎంచర్ల మహేష్‌పైన దాడిని రామగుండం కాంగ్రెస్ లీగల్ కమిటీ తీవ్రంగా ఖండించింది. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు మాట్లాడుతూ ఆదివారం రాత్రి స్థానిక న్యాయవాది ఎంచర్ల మహేష్‌పైన దాడిని ఖండిస్తూ, జరిగిన దాడికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు సంబంధం ఉందని మాట్లాడిన మాటలు నిరాధారమైనవని, ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేసి ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలు చేపడితే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్, వైస్ చైర్మన్ మాదాసు శ్రీను, నూతి సురేష్, సభ్యులు తాజుద్దీన్ బాబా, కాదాసి శేఖర్, చెలికల శ్రీనివాస్ తదితరులున్నారు.

## కార్మిక ఓటర్ లిస్టులను అందజేసిన లేబర్ కమీషనర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 27న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా హైదరాబాద్‌లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ వద్ద అన్ని కార్మిక సంఘాలతో జరిగిన సమావేశంలో ఓటరు లిస్టులను లేబర్ కమీషనర్ కార్మిక నాయకులకు అందజేశారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమిరాజ్‌కుమార్‌తోపాటు మిగతా కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్ గెలుపు పట్ల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబురాలు

చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలుపొందడం పట్ల చందుర్తి మండల కేంద్రంలో సోమవారం యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాణా సంచా పేల్చి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా ధర్మపురి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ గెలుపునకు కృషి చేసిన నియోజక వర్గ నాయకులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి అందరికీ అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు న్యాత నవీన్, మండల అధ్యక్షులు సంతపురి బాలు, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్, మండల కార్యదర్శి రాజేందర్, ఆవారి రమేష్, అనిల్, నవీన్, సంకోజి హరీష్, రాజు తదితరులున్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ జరపాలి

**ఆరు గ్యారంటీలకు ప్రాధాన్యత ఇవ్వాలి**
**కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆవశ్యకత ఉంది**
**వాస్తవాలను తెలంగాణ సమాజానికి తెలియజేయాలి**
**జగిత్యాల నియోజకవర్గాన్ని అగ్రగామిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా**
**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు కృతజ్ఞతలు**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ఇఎన్‌సి అనుమతులు లేకుండా రుణం ఎలా పొందారని దీనిపై సిబిఐ విచారణ చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం పట్ల హర్షం వ్యక్తం ప్రకటించారు.ఉద్యమ నాయకుడిగా కెసిఆర్‌కు రెండుసార్లు అధికారం అప్పగిస్తే 60 వేల కోట్లతో మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని 6 లక్షల కోట్ల అప్పులతో కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని,తెలంగాణ దశాబ్దకాలం వెనకబడిందని అన్నారు.కామారెడ్డిలో కెసిఆర్ ఓటమి ప్రజలకు కెసిఆర్ పట్ల వ్యతిరేకతకు అద్దం పడుతోంది.కమిషన్ల కక్కుర్తితో నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు.2009లో ఉమ్మడి రాష్ట్రంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఇల్లులేని నిరుపేదల కోసం ఇళ్లు నిర్మించాలనే అంశాన్ని తెరపైకి తీసుకువచ్చామని,ఇళ్ల నిర్మాణం కోసం భూసేకరణ చేపట్టి,ఒక్కొక్కరికి 100 గజాల స్థలం చొప్పున 4000 మందికి ఇళ్ల కేటాయించామని జీవన్‌రెడ్డి గుర్తు చేశారు.వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందనే అక్కసుతో ఇళ్ల నిర్మాణం కనుమరుగు చేసి,డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపట్టారని గుర్తు చేశారు.ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటువేస్తే డబుల్‌బెడ్‌రూం ఇల్లు రద్దుచేస్తారని ప్రచారంచేసి,లబ్ధిదారులను భయాందోళనలకు గురిచేశారని ఆరోపించారు.మోడీ పాలనలో పెట్రోల్,డీజిల్ ధరల పెంపుతో నిత్యావసర సరుకుల ధరలు పెరిగి,సామాన్యులపై భారం మోపారని,నల్ల చట్టాలు తాత్కాలికంగా ఉపసంహరించుకున్నప్పటికీ రైతుల మెడపై ఇంకా నల్ల చట్టాల కత్తి వేలాడుతూనే ఉందన్నారు.జీఎస్టీతో పన్నుల విధానం సరళీకరణతో పన్నులు తగ్గించాల్సి ఉండగా,మరింతగా పన్నుల భారం వేశారని విమర్శించారు.యూపిఏ పాలనలో బ్యారెల్ ముడిచమురు ధర 105 డాలర్లు ఉన్నప్పుడు డీజిల్ రూ.55,పెట్రోల్ రూ.70 ఉందని,మోడీ పాలనలో ముడి చమురు బ్యారెల్ ధర 80 డాలర్లు ఉన్నప్పటికీ డీజిల్ ధర రూ.100,పెట్రోల్ రూ.110 ఉందని, ప్రధానమంత్రి మోడీ అదానీ, అంబానీలను రుణ విముక్తులను చేస్తున్నారని,రైతాంగాన్ని రుణ విముక్తులను చేయడంలో శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని లోకసభ సీట్లను కాంగ్రెస్ గెలుపొందాల్సిన అవసరం ఉందన్నారు.కడియం శ్రీహరి వ్యాఖ్యల్లో కుట్ర కోణం దాగుందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని, కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల శాఖ అనుమతి లేవని పేర్కొన్నారని, సిడబ్ల్యుసి అనుమతి లేకుండా రుణ సౌకర్యం ఎలా కల్పించారని, అనుమతులు ఎలా మంజూరు చేశారనే అంశాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి,వాస్తవాలను వెలికి తీసి,కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణ లోపం,సాంకేతిక లోపం,నిర్వహణ లోపాలను తెలంగాణ సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉందని జీవన్‌రెడ్డి అన్నారు.తమ్మిడి హెట్టి బ్యారేజిని కేవలం రూ.10 వేల కోట్లతో నిర్మాణం చేపడితే నేరుగా సుందిళ్లకు నీటిని సరఫరా చేయవచ్చని,తమ్మిడి హెట్టి బ్యారేజ్ నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నా కెసిఆర్ కేవలం కమీషన్ల కక్కుర్తితో కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు.టిఆర్ఎస్,బిజెపి అంతర్గాం ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను బిజెపి చీల్చింది,బిజెపి చీల్చిన ఓట్లతో రాష్ట్రంలో 15 చోట్ల బిఆర్ఎస్ గెలుపొందిందని గుర్తు చేశారు.ఎన్నికల్లో గెలుపు,ఓటములు సహజం జగిత్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన డా.సంజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు,ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు,అభిమానులు కష్టపడి పనిచేశారు.కార్యకర్తలు మానసిక స్థైర్యం కోల్పోవద్దు.అందరికీ అందుబాటులో ఉండి,సేవలందిస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని జీవన్‌రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం బండ శంకర్, రాజేందర్,పొలాస నందయ్య,గాజుల రాజేందర్, చాంద్‌పాష, గుంటి జగదీశ్వర్, దుర్గయ్య,పుప్పాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న దాతలు మా కుటుంబాన్ని ఆదుకోరూ




**మల్యాల, ప్రభాత వార్త:** ముందే పేదరికం ఆపై ప్రకృతి వైపరీత్యాల వల్ల భారీ వర్షాలతో ఉన్న ఇల్లు రెండేళ్ల క్రితమే కూలిపోగా, దానికి తోడు కుటుంబ యజమాని అనారోగ్యం, పిల్లల చదువుల భారం మొత్తానికి కుటుంబ ఆర్థిక భారంతో అప్పటి నుండి ఎటువంటి సహాయం అందక ఆ కుటుంబం సతమతమవుతుంది. మల్యాల మండలం బలవంతపూర్ కు చెందిన జోగు బాబు సుమలత దంపతులకు శరణ్య శరత్ ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కూలి నాలి చేసుకునే బాబు అనారోగ్యం బారిన పడి ఇంటికే పరిమితం కాగా, రెండేళ్ళ క్రితం వర్షాలకు చిన్నపాటి గుణపెంకుటిల్లు కూడా కూలిపోగా కొత్తపల్లిలో పశువుల పాకలో జీవితం గడుపుతున్నారు. పిల్లల చదువుల ఆర్థిక భారం, మరోవైపు ఇంటి యజమాని బాబు అనారోగ్యం వల్ల అప్పుల పాలై దీనావస్థలో ఉన్నారు. తన కూలిపోయిన ఇంటి వద్ద కనీసం రేకులు షెడ్డు వేసుకునేందుకు ప్రభుత్వం గానీ, మనసున్న దాతలు సహాయం అందించాలని, దాతలు ఎవరైనా జోగు సుమలత అకౌంట్ నెంబర్ 340402010032602 యూనియన్ బ్యాంక్ మల్యాల, సెల్ నంబర్ 9059541346 కు ఆదుకోవాలని బాబు అభ్యర్థిస్తున్నాడు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేశారు

**- ఎమ్మెల్యే కవ్వంపల్లికి ఆరేపల్లి అభినందనలు**
**- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్**

**మానకొండూర్, ప్రభాతవార్త :** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎన్నికల్లో అధికారం డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి ఓట్లు దండుకున్నారని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసి విలేకరుల సమావేశంలో ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ ఆదివారం జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ పార్టీకి 14,879ఓట్లు స్వచ్ఛందంగా వచ్చాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అవినీతి అరాచాకాలను రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో బొందపెట్టారని తెలిపారు. మానకొండూర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా అమలు చేయాలని కోరారు. ప్రజల పక్షాన బీజేపీ అండగా ఉంటుందన్నారు. జరిగిన ఎన్నికల ఫలితాలలో ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహిస్తానని తెలిపారు. బీజేపీ కార్యకర్తలు అధైర్యం చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు అలివేలు సమ్మిరెడ్డి, బోతల కళ్యాణ్‌చంద్ర, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, ఏనుగుల అనిల్, నాయకులు మియాపురం లక్ష్మణాచారి, గాజుల స్వప్న, సోన్నాకుల శ్రీనివాస్, భాషబోయిన ప్రదీప్‌యాదవ్, ఎదులాపురం అశ్వన్‌తేజ, నందగిరి బలరాం, భామండ్ల రాజు, బుద్దుల తిరుపతి, జంగిలి రాకేష్, రాజయ్య, క్రాంతి పాల్గొన్నారు.



**హుజురాబాద్ ప్రజలకు శిరస్సు వంచి..**

# నా కృతజ్ఞతాభినందనలు

**- ప్రాణం ఉన్నంత వరకు కేసీఆర్‌తోనే ఉంటా.. పుకార్లు నమ్మవద్దు.. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజాస్వామ్య విలువలకు పట్టంకట్టిన నా తల్లిదండ్రులకు, అక్క, చెల్లెళ్లకు, అన్న, తమ్ముళ్లకు, సబ్బండ వర్గాలకు శిరస్సు వంచి పేరు పేరున కృతజ్ఞతాభినందనలు తెలువుతున్నానంటూ సోమవారం హుజురాబాద్ సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వెల్లడించారు. ఎమ్మెల్యేగా తొలిసారిగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హుజురాబాద్ ప్రజలు నాపై పెట్టిన బాధ్యతను నా భుజలపై వేసుకుని, శక్తివంచన లేకుండా నియోజకవర్గ ప్రజలకు సేవకునిగా పనిచేస్తానన్నారు. నాపైన.. నేనంటే గిట్టని వాళ్లు ఇప్పుడే పుకార్లు మొదలు పెట్టారని, నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు కేసీఆర్‌తోనే ఉంటానని, మీ బిడ్డగా, మీ నీడలోనే జీవిస్తానని కౌశిక్‌రెడ్డి తేల్చి చెప్పారు. తనపై నమ్మకంతో హుజురాబాద్ పార్టీ టికెట్ ఇవ్వడంతో పాటు గత కొంత కాలంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన కేసీఆర్‌కే నా మద్దతు మీ పక్షాన ఉంటుందన్నారు. నాకు ఓటు వేసి గెలిపించిన ఓటర్ దేవుళ్లకు పేరుపేరున నా సలాంలు.. అన్నారు. హుజురాబాద్ ప్రజలకు ఎల్లప్పుడు ఋణపడి ఉంటానని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను పాటుపడుతానని, ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నెరవేరుస్తానని కౌశిక్‌రెడ్డి మరోమారు తేల్చిచెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏది ఉన్నప్పటికి హుజురాబాద్‌కు కావల్సినవన్ని నిధులు కొట్లాడి మీ అందరి ఆశీస్సులతో సాధించుకుంటానని కౌశిక్‌రెడ్డి అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఏవైతే సంక్షేమ పథకాలు అమలు చేసిందో.. ఆ పథకాలను కొత్త ప్రభుత్వం తూచ తప్పకుండా అమలు చేయాలని విజ్ఞప్తి చేసారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, మ్యానిఫెస్టోను అమలు చేయాలని కౌశిక్‌రెడ్డి కొత్త ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ అభివృద్ధి కోసం, అహర్నిశలు కష్టపడి పనిచేసి, ప్రజల అభిమానాన్ని గెలుచుకుంటానని కౌశిక్‌రెడ్డి ధీమా వ్యక్తం చేసారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి శాలినిరెడ్డి, కూతురు శ్రీనికలు మాట్లాడుతూ తమ విజ్ఞప్తిని మన్నించి, మాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున వారు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో పాటు తాము కూడా ఇచ్చిన అభివృద్ధి హామీల కోసం కష్టపడుతామని వారు తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, ఎడవెల్లి కొండాల్‌రెడ్డిలతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి**

# పివి రికార్డు బ్రేక్ చేసిన శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** మంథని అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గతంలో పనిచేసిన వారిలో నాలుగుపర్యాయాలు వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికై రికార్డు సృష్టించిన పివి నరసింహారావు రికార్డును దుండని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఐదుసార్లు ఎన్నికై పివి పేరుమీద ఉన్న రికార్డును బ్రేక్ చేశారు. మంథని నియోజకవర్గ ఎమ్మెల్యేగా పివి నరసింహారావు 1957లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం ఆయన వరుసగా 1962,1967,1972లో ఎమ్మెల్యేగా ఎన్నికైనారు. ఈ కాలంలో పివినరసింహ్ రావు రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం దుద్దిళ్ల శ్రీపాదరావు మూడు పర్యాయాలు 1983 నుండి వరుసగా మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా విధులు నిర్వహించారు. అనంతరం దుద్దిళ్ల శ్రీధర్‌బాబు 1999లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు డైరక్టర్‌గా విధులు నిర్వహించారు. 2004లో రెండవసారి ఎన్నికైన సందర్భంలో ప్రభుత్వవిప్‌గా. 2009లో మూడవసారిఎమ్మెల్యేగా గెలిచిన తరువాత రాష్ట్ర మంత్రిగా భాధ్యతలుస్వీకరించారు. 2018లో నాలుగవ సారి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ప్రతిపక్షపార్టీ నాయకునిగా వ్యవహరించారు. ప్రస్తుతం 2023లో ఐదవ సారి ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీధర్‌బాబు రాష్ట్ర మంత్రిగా భాద్యతలు స్వీకరించబోతున్నాడు. నాలుగు సార్లు మంథని ఎమ్మెల్యేగా గెలిచిన పివి నరసింహారావు రికార్డును శ్రీధర్‌బాబు 5వ సారి ఎమ్మెల్యేగా విజయం సాధించి బ్రేక్ చేసినట్లయింది.

# నేడు అల్ఫోర్స్‌లో అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో సోమవారం అయ్యప్ప మహాపడిపూజ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి(గురుస్వామి) పాల్గొని మాట్లాడుతూ.. అయ్యప్ప మహాపడిపూజ చాలా మహిమాన్వితమైనదని, శుభఫలాలను అందిస్తుందని, తద్వారా ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో జీవిస్తారని అన్నారు. లోకకళ్యాణార్థమై, మానవాలి శ్రేయస్సుకై ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ మేన్‌క్యాంపస్ ప్రాంగణంలో అత్యంత వైభవోపేతంగా చక్రవర్తుల పురుషోతమాచార్యులు గురుస్వామి(గూడెం స్వామి) మార్గదర్శకమున శాస్త్రోక్తంగా వేద మంత్రాల మధ్య పదునెట్టంబడి పూజను శరణుఘోష మధ్య మంగళవారం సాయంత్రం 7 గంటల నుండి అత్యంత భకిశ్రద్ధలతో శరణుఘోషతో దేదిప్యమానంగా దీక్షా నియమాలను పాటిస్తూ స్వామి వారి అపురూప ఘట్టమైన పడిపూజను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. పూజలో భాగంగా మహా గణపతి పూజ, సుబ్రహమణ్య స్వామి అరాధన, విశేష భజన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పడిపూజ అనంతరం ఆల్పాను నిర్వహించబడునని తెలిపారు. దీక్షాపరులు, భక్తులందరూ ఏక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపాకటాక్షమునకు పాత్రులై ఆధ్యాత్మిక వాతావర్ణాన్ని మరింత శోభాయమానంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది, పలువురు దీక్షాపరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థిని ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థిని ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి అర్చరి (విల్లు విద్య) పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి అభినందకు సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు అర్చరీ పట్ల అవగాహన కల్పించాలని, అందులోని పద్దతులను సమగ్రంగా తెలుసుకోవాలని అన్నారు. ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని, అందులో ప్రతిభ కనబరిచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో మహబూబాబాద్‌లో రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ బాలబాలికల ఆర్చరి చాంపియన్ షిప్‌లో పాఠశాలకు చెందినటువంటి కె.వందన 9వ తరగతి అసమాన ప్రతిభను కనబర్చడంతోపాటు త్వరలో గుజరాత్ వేడుకగా ఈ కప్పును అట్టాహాసంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. జాతీయ స్థాయి ఓటీలకు ఎంపికైన సందర్భంగా విజేతకు పుష్పగుచ్ఛంతో పాటు అర్హత పత్రాన్ని అందజేసి భవిష్యత్‌లో జరిగే



మరిన్ని పోటీలలో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి తెలంగాణ రాష్ట్ర కీర్తి పతాకాన్ని రెపరెపలాడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పారమిత విద్యార్థులు ఎంపిక

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ ఉన్నత పాఠశాలకు చెందిన వి.అశ్విత 10వ తరగతి, బి.వంశిక, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇటీవల కరీంనగర్‌లో నిర్వహించిన సీనియర్స్ మహిళా కబడ్డి జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి కరాటే కబడ్డి అసోసియేషన్ ఆధ్వరన్యంలో ఈనెల 4 నుంచి 6 వరకు నిజామాబాద్ జిల్లా మెండోరాలో రాస్ట్రాస్థయి సీనియర్ మహిళా కబడ్డి ఛాంపియన్ పోటీలలో అశ్విత, వంశికలు పాల్గొననున్నారు. అదే విధంగా 67వ ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎస్‌జిఎఫ్ రాష్ట్ర ఆధ్వర్యంలో డిసెంబర్ 5 నుంచి 7వ తేదీ వరకు నల్గొండ జిల్లా ఇండోర్ స్టేడియంలో 67వ ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాఇ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో అండర్ 14 బాలుర విభాగంలో ఎల్.ప్రతిమ్ 7వ తరగతి, అండర్ 17 విభాగంలో ఎల్.సుప్రీత్ 9వ తరగతి, టి.రిషికుమార్ 10వ తరగతి



పాల్గొంటారు. రాష్ట్రస్థాయిలో పాల్గొన్న విద్యార్థులను పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు, డైరెక్టర్లు అనూకర్ రావు, రశ్మిత, ప్రసూన వినోద్ రావు, వియుఎం ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రితీష్ మెహతా, ప్రోగ్రామ్ హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు రవీంద్ర, రాము, హరిప్రియ, సరిత, పిఈటీ రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా కోరుట్ల నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేసుకుందాం

**- నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికి ఋణపడి ఉంటా**

**- ప్రాణమున్నంతా వరకు బిఆర్ఎస్‌లోనే కొనసాగుతా - కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** కలిసికట్టుగా అందరం కలిసి కోరుట్ల నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేసుకుందామని కోరుట్ల నియోజకవర్గ నూతన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఏర్పాటు చేసిన మొదటి విలేకరుల సమావేశంలో డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పటికి కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని కోరుట్ల నియోజకవర్గ ప్రజలు తమ సొంత బిడ్డలా భావించి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించినందుకు ఎప్పటికి ప్రజలకు ఋణపడి ఉంటానన్నారు. ఎన్నికల్లో ప్రత్యర్థ పార్టీ అభ్యర్థులు ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన కోరుట్ల నియోజకవర్గ ప్రజలు తనను మంచి మెజార్టీతో గెలిపించారాని ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నుండి నియోజకవర్గంకు రావాల్సిన నిధుల కోసం పోరాటం చేస్తూ నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుంచుతానని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు బిఆర్ఎస్ పార్టీ అధినాయకుడు, మాజీ సిఎం కెసిఆర్‌తో కలిసి పోరాటం చేస్తానన్నారు. కెసిఆర్ కలలుకన్న బంగారు తెలంగాణ సాధన దిశగా ప్రయత్నిస్తానన్నారు. కొందరు ప్రత్యర్థి పార్టీ నాయకులు, యువకులు తన గెలుపును విమర్శిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారాని వాటిని మానుకోవాలని తెలిపారు. ఎన్నికలకు ముందు ధర్మపురి అర్వింద్ తన కుటుంబంపై, తనపై చేసిన అనేక ఆరోపణలతో తన కుటుంబ సభ్యులు ఆవేదనకు లోనైట్లు తెలిపారు. రాజకీయాల్లో రాజకీయాల గురించి మాట్లాడాలే తప్ప ఎవరి వ్యక్తిగత జీవితాన్ని విమర్శించవద్దని అరవింద్‌కు హితవు



పలికారు. తన తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు నియోజకవర్గ ప్రజలకు ఎంతో సేవా చేశారాని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేశారే తప్ప ఎప్పుడూ కూడా ఒకరి వ్యక్తి గత జీవితంపై ఆరోపణలు చేయలేదన్నారు. తాను కూడా ఇంకొకరి వ్యక్తిగత జీవితంపై ఆరోపణలు చేయలేనని ఆ ఉద్దేశ్యమే తనకు లేదన్నారు. అన్ని పార్టీల నాయకులు కలిసి వచ్చి నియోజకవర్గ అభివృద్ధి కోసం సహకరించాలని అందరి సలహాలు, సూచనలు తప్పకుండా పాటిస్తానని తెలిపారు. కాగా అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలో ఉండాలని పార్టీ మారే లోచనలు ఉన్నాయా అని డా.కల్వకుంట్ల సంజయ్‌ని విలేకరులు అడుగగా...సిఎం కెసిఆర్ ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్టంను పోరాడి సాధించారాని ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని తన ప్రాణం ఉన్నంత వరకు బిఆర్ఎస్ పార్టీ మారే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో
# కోరుట్ల విద్యార్థికి కాంస్యపథకం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:** ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడున్‌లోని పరేడ్ గ్రౌండ్ ఇండోర్ స్టేడియంలో డిసెంబర్ 1నుండి 3వ తేది వరకు జాతీయ స్థాయి తైక్వాండో చాంఫియన్ షిప్ పోటీల్లో కోరుట్లకు చెందిన తైక్వాండో క్లబ్ విద్యార్థి శ్యామకూర సోహన్ రామన్ తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొని సెమీఫైనల్‌లో కాంస్య పతకం సాధించాడు. ఈ పథకాన్ని తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ ప్రభాత్ శర్మ చేతుల మీదుగా



అందుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థిని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా, సీఐ ప్రవీణ్‌కుమార్, సిద్ధార్థ స్కూల్ కరస్పాండెంట్ బాలాజీ దామోదర్, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీహరి, తైకా ండో అసోసియేషన్ నాయకులు సంతోష్, కోల గంగారావ్, రెఫరీ నావనంది రమేష్‌లు అభినందించారు.

## వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో
# ఆర్విన్‌ట్రీ విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** వికాసతరంగిని కరీంనగర్ వారు పాఠశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో ఆర్విన్‌ట్రీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చంద్రయాన్-3 ప్రయోగంలో భారతీయ ప్రాచీన సంస్కృతి ప్రభావం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఐశ్వర్యారెడ్డి మొదటి బహుమతి, వేద రెండవ బహుమతిని సమసమాజం కోసం అళ్వార్లు చేసిన సేవ అనే అంశంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో 6వ తరగతికి చెందిన వినిషిత మొదటి బహుమతిని, 8వ తరగతిఇ చెందిన అమృతవర్షిణి రెండవ బహుమతిని గెలుపొందారని, వక్తృత్వ పోటీలలో 9వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ మొదటి బహుమతి, నిహార్ రెండవ బహుమతిని గెలుచుకున్నారని పాఠశాల చైర్మన్ బి.రమణరావు తెలిపారు. ఈ బహుమతులను పాఠశాల చైర్మన్ రమణరావు విద్యార్థులకు ప్రత్యేకంగా అందించి వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ.. విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు, పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తమ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారని, ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.



# డబ్బు మద్యంతో ఓటర్లను కొనుగోలు చేయాలని చూసిన బిఆర్ఎస్ పార్టీ

**- ఓటమికి నైతిక భాధ్యతవహించి జడ్పీచైర్మన్ పదవికి రాజీనామాచేయాలి**

**- మండల కాంగ్రెస్ నాయకుల డిమాండ్**

మంథని - ప్రభాతవార్త




అసెంబ్లీ ఎని ్నకల్లో భాగంగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఓటర్లకు డబ్బులు మద్యం ఇష్టారీతిలో పంపిణీ చేసి అక్రమ మార్గంలో గెలుపొందాలని చూసిన బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదుకు నియోజకవర్గం ప్రజలు తగిన విధంగా బుద్ధిచెప్పారని మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎంపిపి కొండ శంకర్, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదు ప్రస్తుతం ప్రాతినిత్యం వహిస్తున్న కమాన్‌పూర్ మండలం జడ్పీటీసీ ప్రాంతంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు అధిక మోజార్టీ వచ్చిందని అదేవిధంగా మంథని మున్సిపాలిటి పరిధిలో ముని ్సపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న పుట్ట శైలజ ప్రాంతంలో కూడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని ప్రజలు వారిని దూరంపెట్టారని వారు పేర్కొన్నారు. ప్రజా తీర్పును శిరసావహించి జడ్పీ చైర్మన్ పదవికి పుట్ట మదు, మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి పుట్ట శైలజ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా మంథని నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు శ్రీధర్‌బాబుపైన నమ్మకంతో గెలిపించినందుకు నియోజకవర్గం ప్రజలకు తాము శిరసావహించి పాదాభివందనం చేస్తున్నామని వారు తెలిపారు. మంథని నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ నాయకులు ఎన్నోవిదాలుగా కాంగ్రెస్ పార్ట్ వారిని ఇబ్బదులకు గురిచేశారని పోలీసులను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ వారిని నిర్బందించారనని వారు పేర్కొన్నారు. తమ పార్ ్టీ సభలకు వచ్చేవారిని ఇబ్బందులకు గురిచేశారన్నారు. నేడు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఇచ్చిన తీరు ్పకు తాము కృతజ్ఞతతో ఉంటామని తమ నాయకుని ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్ ్టీ నాయకులు శాంతియుతంగా ఉన్నామని ప్రశాంత వాతావర్ణంలో నేడు మంథని ఉందన్నారు. ఒక వేళ బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే అరాచకాలు సాగేవన్నారు. కాంగ్రెస్ పార్టీపైన నమ్మకంతో ప్రజలు ఓట్లు వేశారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆరుగ్యారెంటీ పథకాలను వారికి అందుబాటులో తీసుకవస్తామన్నారు. అదేవిధంగా కెసిఆర్ నియతృత్వ పాలనకు మంథనిలో ఉన్న నియంత పాలనకు ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెప్పారని శ్రీధర్‌బాబు ద్వారనే నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని భావించి తమ నాయకున్ని 5వ సారి ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిసిసి నాయకులు జనగామ నర్సింగరావు, నూకల బానయ్య, కుడుదుల వెంకన్న, నాయకులు ఎరుకల ప్రవీణ్, వైస్ ఎంపిపి కొమ్మిడి స్వరూప్‌రెడ్డి, ఎంపిటివసిలు పెండ్లి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, గుమ్మడి సత్యవతి రాజయ్య, ఆజీంఖాన్, పోలు శివ, కూర కోటేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అధికారం ఎవరికి శాశ్వతం కాదు

**- నాపైన నమ్మకంతో ఓటు వేసిన వారందరికి కృతజ్ఞతలు**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



రా ష్ట్రంలో అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు డబ్బులతో ఓట్లను కొనుగోలు చేసుకున్నారని ప్రజల అభిమానం భిజెపిపైన ఉందని మంథని నియోజకవర్గంలో తనకు ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెపుతున్నానని బిజెపి కాంటెస్టేడ్ ఎమ్మెల్యే చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని ఓటమితో మరింత బలంగా ఎదుగుతా మన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారెంటి పథకాలు అమలు చేయని పక్షంలో ప్రజల పక్షాన బిజెపి పార్టీ పోరాటం చేసు ్తందన్నారు. మంథనిలో చిల్లర రాజకీయాలకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తెరలేపాయని తనపైన కాం గ్రెస్, బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేశారని ఆయన పేర్కొన్నారు. తాను అమ్ముడు పోయానని పేర్కొంటూ ఓటర్లను తప్పుదోవ పట్టించారన్నారు. నీతి నిజాయితీ గల పార్ ్టీ బిజెపి అని నమ్మిన సిద్దాంతం కోసం పనిచేస్తామని ఎన్నికల్లో ఒక్కరూపాయి కూడ పంచకుండా మంథనిలో మార్పుకోసం తాను పోరాటం చేశానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండపాక సత్యప్రకాశ్, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్, కాటారం అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి, నాయకులు పూస రాజేందర్, బొల్లం కిషన్, పూర్ణచందర్, రేపాక శంకర్, కొట్టె సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# విజ్జన్నను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు

**- ఉద్యమకారులు ఐలయ్య యాదవ్**

ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి నియోజకవర్గం నుండి చింతకుంట విజయ రమణా రావు ను భారీ మెజార్టీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ మర్చిపోయారని కనీసం గౌరవం ఇవ్వకుండా అడుగుగడుగునా అవమానపరుస్తూ తమ ఆత్మాభిమానం మీద దెబ్బ కొట్టారని, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ఉద్యమకారుల బాధను చూసి రాష్ట్రం ఇచ్చామని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురండి మీకు న్యాయం చేస్తానని ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పెద్దపల్లి ప్రజలకు శిరస్సు వంచి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పెద్దపల్లి నుండి చింతకుంట విజయ రమణారావు మంత్రి వర్గంలో అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పెద్దలను కోరారు. ఈ కార్యక్రమంలో సామ రాజేందర్, కర్రె లక్ష్మారెడ్డి, అమ్ములు శంకర్, తుమ్మల బాబు, తుంగాని దేవేందర్, గుండేటి రమేష్, అట్టపల్లి రాజు, దొడ్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.





# మంథని వార్త

# మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు మంత్రి పదవి ఖాయం

**- ఉమ్మడి జిల్లాలో సీనియర్ ఎమ్మెల్యే**

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం నుండి 5వ సారి ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం ఖాయం కావవటంతో మంథని నియోజక వర్గంలోని కాంగ్రెస్ నాయకుల్లో సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్‌జిల్లాలోనే సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న శ్రీధర్‌బాబు ప్రస్తుతం టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉండి రూపొందించిన పథకాలతోనే నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు బాహటంగా చెపుతుండటంతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో పట్టు ఉన్న నాయకుడు ఏఐసిసి నాయకత్వంలో సన్నిహిత సంబంధాలు కల్గి ఉన్న వ్యక్తి కావటంతో పాటు ఇటీవల జరిగిన కరా ్నటక రాష్ట్రంలో ఎన్నికల ఇంఛార్జీగా వ్యవహిరించి ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అదికారంలోకి తీసుకరావటంతో కీలక పాత్రపోషించిన శ్రీధర్‌బాబుకు రా ష్ట్రంలో ఏర్పాటైయ్యే కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక భాద్యతలు స్వీకరించనున్నారు. తమ నాయకునికి తప్పనిసరిగా రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కుతుందని నమ్మకంతో ఉన్న మంథని నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు శ్రీధర్‌బాబు రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసే రోజున సంబరాలు చేసుకోవటానికి ఏర్పాట్లు సిద్దం చేసుకుంటున్నారు.

# నియోజకవర్గంలో అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీకే మోజార్టీ

మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం మంథని నియోజకవర్గంలోని పది మండలాల్లో ఓట్లను విశ్లేసిస్తే కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు ప్రతి మండలంలోనే మోజార్టీ సాధించారు. నియోజకవర్గంలోని కమాన్‌పూర్ మండలంలో 2,466ఓట్ల మోజార్టీ రాగా రామగిరి మండలంలో 5,703 ఓట్లు, మంథని మండలంలో 4,786 ఓట్లు, ముత్తారం మండలంలో 3,645 ఓట్లు, మహాదేవపూర్ మండలంలో 3,158 ఓట్లు, మల్హార్ మండలంలో 3,139ఓట్లు, మహాముత్తారం మండలంలో 1,487 ఓట్లు, పాలకుర్తి మండలంలో 830 ఓట్లు అదేవిధంగా పలిమెల మండలంలో బిఆర్ఎస్ పార్టీకి కేవలం 8 ఓట్లు మెజార్టీ లభించింది. మొత్తం 30,475ఓట్ల మోజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు ఘనవిజయం సాధించారు. ఇదిలా ఉండగా ఇండిపెండెంట్ అభ్యర్థి ఆర్ల నాగరాజుకు 2387 ఓట్లు రాగా మరో ఇండిపెండెంట్ అభ్యర్థి గట్టు కిసన్‌రావుకు 1,373 ఓట్లు వచ్చాయి. వీటితో పాటు నోటాకు నియోజకవర్గంలో 760 మంది ఓటర్లు ఓట్లు వేశారు.

# జిల్లా సుడా చైర్మన్ పదవికి జివిఆర్ రాజీనామా

మానకొండూర్, ప్రభాతవార్త :



జిల్లా శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ (సుడా)జివి.రామకృష్ణారావు పదవికి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం లేఖ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాజకీయ పరిణామాల దృష్ట్యా ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా నియమించడం జరిగిందని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో సుడ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధికి సహకరించిన ప్రజాప్రతినిధులకు డైరెక్టర్లకు జివిఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలు మెచ్చే పాలనను కాంగ్రెస్ అందిస్తది..

**-కోనరావుపేటలో సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు**

కోనరావుపేట,ప్రభాతవార్త





బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు మెచ్చె పాలన అందిస్తదనీ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నమ్మకంపెట్టి భారీ మెజార్టీతో గెలిపించినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎప్పటిలాగే ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలందిస్తారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని, ఎల్లవేళాల ప్రజలకు నచ్చే పాలన అందిస్తామన్నారు. గత ప్రభుత్వం పాలనలో సబ్బండ వర్గాలు నష్ట పోయారని అన్నారు. అందుకే నియంత పాలనకు విసుగు పోయిన ప్రజలకు అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. అనంతరం టపాస్‌లు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గోపాల్,రుక్మిణి, నందయ్యగౌడ్, ఎల్లయ్య, లింబయ్యతో పాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

## మంత్రి రేసులో ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ మంత్రి రేసులో ఉన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రెండు నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీ వేములవాడ సీటు గెలుచుకుంది. మున్నూరు కాపు సామాజిక వర్గంకు చెందిన ఆయనకు జిల్లా నుంచి మంత్రి పదవీ దక్కే అవకాశం ఉంది. మొదటి నుంచి రేవంత్ రెడ్డికి సన్నిహితుడుగా ఆది శ్రీనివాస్‌కు పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి. 2018 ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ గెలుపు కోసం రేవంత్ రెడ్డి బహిరంగ సభలో పాల్గొన్నారు. రేవంత్ రెడ్డితో ప్రత్యేక అనుబంధం ఉన్న ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవీ వస్తుందన్న ఊహాగానాలైతే వేములవాడ పట్టణంలో చెక్కర్లు కొడుతున్నాయి. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత రేవంత్‌ను కలిసిన ఆది శ్రీనివాస్‌తో కేబినేట్‌లో చోటు వస్తుందని చెప్పినట్లు సమాచారం. మొత్తానికైతే ఆది శ్రీనివాస్‌కు మంత్రిగా అయ్యే అవకాశాలు ఉన్నాయి

## బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సిరిసిల్ల నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కల్వకుంట్ల తారకరామారావు ఐదు సార్లు గెలుపొందడాన్ని హర్షిస్తు గంభీరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. అమరవీరుల స్థూపం ఎదుట టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల,పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, పెద్దవేని వెంకటి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, కెటీఆర్ సేనా రాష్ట్ర అధ్యక్షులు లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, అహ్మద్, లింగం యాదవ్, దోసల అభిలాస్, నిరంజని, పిట్ల శ్రీమతిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఉద్యోగ కల్పన మరియు శిక్షణ

**-ప్రిన్సిపాల్ విజయలక్ష్మి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో వారం రోజుల పాటు జరిగే ఉద్యోగ కల్పన మరియు శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న బిఏ, బీకాం, బీఎస్సీ లైఫ్ సైన్సెస్, బీఎస్సీ ఫిజికల్ సైన్స్ నుండి మొత్తం 50 మంది విద్యార్థినీలకు వారం రోజల పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ మరియు లైఫ్ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. మహేంద్ర ప్రైడ్ నుండి వచ్చిన శిక్షకులు రాంటేక్ ఓంజి శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ప్రతీ ఒక్క విద్యార్థిని శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల టాస్క్ మరియు కెరీర్ గౌడెన్స్ సెల్ కో-ఆర్డినేటర్ శ్రావణ్‌కుమార్, ప్రోగ్రాం అధికారి ధర్మపురి, వాణి, అంజనేయులు, మనోహార్, శ్రీనివాస్, బిక్షమయ్య, విజయ్, మహేష్, రాజేష్, శిరీష, శైలజ, ఉమారాణి, శ్రావణి, రజితలతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ మార్చ్‌లో పాల్గొన్న మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్నదని, కానీ అట్టడుగు వర్గాలైన దళితులు, గిరిజనులు, మహిళలు, మైనారిటీ, వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందు పరిచిన హక్కులు వారి దరి చేరలేదని జాతీయ సమ్మిత్ పిలుపులో భాగంగా దళిత హక్కులకై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన పార్లమెంట్‌లో మార్చ్‌లో దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర సమితి సభ్యులు మద్దెల దినేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాటడుతూ దళితుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం, ఎస్సీ సబ్ ప్లాన్ దేశ వ్యాప్తంగా అమలు చేయాలని, ప్రైవేట్ రంగ సంస్థలో రిజర్వేషన్లను అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల దినేష్‌తోపాటు తెలంగాణలోని అన్ని జిల్లాలో నుంచి దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకున్న యూత్ కాంగ్రెస్ అభిమానులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణా రావు గెలవాలని మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడుసుల పరుశ రాం పోలింగ్ ముందు ఊరి పోచమ్మ దేవతను వేడుకున్నాడు. కోరిక తీరడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరుశరాం సోమవారం పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 21 కొబ్బరి కాయలు పోచమ్మ తల్లికి సమర్పించి మొక్కు తీర్చుకున్నాడు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ రామగుండం లీగల్ సెల్ సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఎమ్మెల్యేగా రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా రామగుండం లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో గోదావరిఖని మున్సిఫ్ కోర్టు ముందు టపాకాయలు పేల్చి అనంతరం న్యాయవాదులకు స్వీట్లు పంచి సంబురాలు చేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ ముప్కె రవి కుమార్, వైస్ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, నూతి సురేష్ కుమార్, సభ్యులు కాదాసి శేఖర్, తాజొద్దిన్ బాబా,చెలికల శ్రీనివాస్, మిడివెల్లి వెంకటేష్, శ్రీనివాస్, వర్మ, మహిళా న్యాయవాదులు తపస్సుం, ప్రవళిక, సౌజన్య తదితరులున్నారు.



# రాజన్న ఆలయం భక్తజన సంద్రం





- కార్తీక మాసం సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు
- భక్తుల రద్దీతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణాలు

**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక మాసం సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. ఆలయంలోని క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు ధర్మగుండం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆర్జిత సేవలైన స్వామివారి నిత్య కల్యాణం, సత్యనారాయణ వ్రతాలు, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు ఐదు గంటల సమయం పట్టింది. ఆలయం ముందు రావి చెట్టు వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో కార్తీక దీపాలు వెలిగించారు. సాయంత్రం ఆలయంలో వైభవంగా మహాలింగార్చన గావించారు. దాదాపు 50వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మాజీ సిఎం కేసిఆర్‌ను కలిసి ఆశీస్సులు పొందిన హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యునిగా తొలిసారిగా ఎన్నికైన పాడి కౌశిక్‌రెడ్డి సోమవారం రాత్రి హైద్రాబాద్‌లో మాజీ సిఎం కేసిఆర్‌ను తన సతీమణి శాలినిరెడ్డి, కూతురు శ్రీనికలతో కలిసి కేసిఆర్ ఆశీస్సులు తీసుకున్నాడు. ఎమ్మెల్యేగా గెలుపొందిన దృవీకరణ పత్రాన్ని కేసిఆర్ చేతుల మీదుగా కౌశిక్‌రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా సిఎం కేసిఆర్ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండు, వారి కష్టసుఖాలలో పాలు పంచుకో అని, కేసిఆర్ సూచించినట్లు తెలిసింది. మీరి ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రజల సంక్షేమం కోసం సద్వినియోగం చేసి, మీ పేరు నిలబెడుతానని కౌశిక్‌రెడ్డి కేసిఆర్‌కు హామీ ఇచ్చినట్లు తెలిసింది.



# అమలుకు నోచుకోలేని హామీలతో కాంగ్రెస్ గద్దె నెక్కింది



- ప్రజల తీర్పును శిరసావహిస్తాం - ప్రజల పక్షానే నిలబడుతాం
- తాజా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు అమలులోకి రాలేని హామీలు ప్రజలకు చెప్పి మాయ మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆరోపించారు. ప్రజా తీర్పును శిరసావహిస్తామని, ప్రజల పక్షాన నిలబడుతామని ఆయన అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఆదేశానుసారం తన గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, తనకు ఓటు వేసిన ప్రజలకు ముందుగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు, ఈ ప్రాంతానికి ఇచ్చిన వాగ్ధానాలు నెరవేర్చే వరకు తమ గులాబీ సైన్యం, ఉద్యమకారులు ప్రజల పక్షాన నిలబడి పని చేస్తామని అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో చేరి ఎన్నికల్లో చురుకుగా పని చేసిన తమ కార్యకర్త మహేష్‌పై ఆదివారం కొందరు దాడి చేశారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు, అభియోగాలు చేయడం సాధారణమని, దాన్ని కక్ష సాధింపు ధోరణితో దాడికి పాల్పడటం అమానుషమని అన్నారు. తమ కార్యకర్తలకు ఏ ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని, చర్యలు తీసుకుంటామని, అధైర్య పడవద్దని అన్నారు. పదువులు లేని నాడే కాంగ్రెస్‌తో కలబడి, నిలబడిఉన్నామని, పదవీ ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉండి సేవ చేస్తామని అన్నారు. పదవులు వస్తాయనో, ఎమ్మెల్యే అవుతామనో గులాబీ కండువా కప్పుకోలేదని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం రామగుండం నియోజక వర్గ అభివృద్ధి కోసమే రాజకీయ ప్రస్థానంలో ఉన్నామని అన్నారు. ఇక్కడి సమస్యలను ప్రభుత్వం ద్వారా పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజల పక్షానుండి ఎంతటి త్యాగానికైనా సిద్ధమవుతామని అన్నారు. తన జీవితం ప్రజాసేవకే అంకితమని, ఓటమి ఎదురైనా వెనుకడుగు వేసేది లేదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మూల విజయారెడ్డి, కౌశిక హరి, జడ్పిటిసి ఆముల నారాయణ, గణముక్కుల తిరుపతి, కల్వచర్ల క్రిష్ణవేణి, సాగంటి శంకర్, జాహిద్ పాషా, రాకం వేణు, దుబాసి మల్లేష్, కొలిపాక మధూకర్ రెడ్డి తదితరులున్నారు.

## ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డిని కలిసి జనక్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవ రెడ్డిని వారి నివాసంలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కలిశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ఐఎన్‌టియుసి చేసిన కృషి, సింగరేణిలో జరుగబోయే గుర్తింపు సంఘం ఎన్నికల గురించి చర్చించి, సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల దృష్ట్యా సింగరేణిలో పర్యటించాలని కోరగా, వారు సానుకూలంగా స ఊపందించి, ఎన్నికల లోపు కోల్‌బెల్ట్ ఏరియాలో ఒక భారీ బహిరంగ సభకు హాజరు అవుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహా రెడ్డి, ధర్మపురి, ఆర్‌డి.చంద్రశేఖర్, వికాస్ కుమార్ యాదవ్, వడ్డెపల్లి దాస్ ఉన్నారు.



## నృసింహుడిని దర్శించుకున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సేతుపతి సోమవారం దర్శించుకున్నారు. దేవాలయంలోనికి కలెక్టర్ రాగానే అర్చకులు, సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రాన్ని ఆమెకు అందించారు. దేవస్థానం ఈవో శ్రీనివాస్ స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదాన్ని అందించారు.

## కేటిఆర్‌ని కలిసిన జిల్లా బిఆర్ఎస్ నాయకులు



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** సిరిసిల్ల పట్టణ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య సోమవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పార్టీ కేటిఆర్‌ని మర్యదపూర్వకంగా హైదరాబాద్ తెలంగాణ భవనంలో కలిశారు. అనంతరం శాసన సభ్యులుగా గెలుపొందిన ద్రువీకరణ పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు,గుడూరి ప్రవిణ్, బోల్లి రాంమోహన్, కృష్ణ హరి, కొండ రమేష్ తదితరలు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన జువ్వాడి బ్రదర్స్



**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి, రాష్ట్రంలో అధికారం ఏర్పాటు చేస్తున్న తరుణంలో జువ్వాడి బ్రదర్స్ నర్సింగరావు, శేఖర్‌రావులు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిశారు. కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన జువ్వాడి నర్సింగరావు ఓడిపోయిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల సమస్యల ఆర్జీలకు సమాచారాన్ని అందించాలి

- అదనపు కలెక్టర్ బిఎస్ లత

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజల సమస్యలకు సంబంధించిన ఆర్జీలకు సమాచారాన్ని అందించాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు.సోమవారం రోజున జిల్లా కార్యాలయాల సముదాయ భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణీలో వచ్చిన ఆర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని, ఆర్జీదారులకు సమాధానం అందించాలని సూచించారు. అలాగే సమాచార హక్కు చట్టం,కోర్టు కేసులు, మానవ హక్కుల కమీషన్ నుండి వచ్చే ధరఖాస్తులు, లేఖలకు స్పష్టమైన సమాచారం అందించాలని తెలిపారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో గత రెండు మాసాలు ఎన్నికల విధులతో పాటు పరిపాలన అంశాలు కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించామని, ఎన్నికల విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.ఈ ప్రజావాణీలో జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చాలి

**-బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా**

మానకొండూర్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీ పథకాలను తప్పక అమలు చేసి ప్రజలకు నమ్మకం కలిగించాలని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రసమయి బాలకిషన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పదేళ్లపాటు అధికారాన్ని పట్టం కట్టారని తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రతి పల్లెల్లో అభివృద్ధి కనిపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలు మార్పుకోరుతూ కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని ప్రజల తీర్పును గౌరవిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చాలని లేనియెడల ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. తను ఓటమి చెందినప్పటికీ నియోజకవర్గ ప్రజలతోనే ఉంటూ నియోజకవర్గ ప్రజలకు అందరికి అందుబాటులో ఉంటానని, కార్యకర్తలు అధైర్యం చెందవద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యక్తిగత విమర్శలు మానకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, గడ్డం నాగరాజు, సర్పంచ్ పృథ్వీరాజ్, బిఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి, ముద్దసాని శ్రీధర్‌రెడ్డి, నల్ల గోవిందరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రుద్రవరం సాయికుమార్, శాతరాజు యాదగిరి, ఎలగందుల సుదర్శన్, అభిలాష్, ఎండి గౌస్‌పాషా, గడ్డి గణేష్, రాకేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అడ్లూరి గెలుపుకు కలిసొచ్చిన పలు అంశాలు

ధర్మపురి, ప్రభాతవార్త :

అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ బారాస అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై 22039 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన విషయం తెలిసిందే. కాగా ఎన్నికల్లో పలు అంశాలు లక్ష్మణ్‌కుమార్‌కు కలిసి రావడంతో విజయం వరించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలుమార్పు కోరుకున్నప్పటికి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 13 అసెంబ్లీ స్థానాల్లో 5 స్థానాలు బారాసా విజయం సాధించాయి. మిగితా 8 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. కాగా బారాస గెలిచిన 5 స్థానాల్లో సిరిసిల్ల అసెంబ్లీ కెటిఆర్ గెలుపు పక్కనపెడితే మిగితా 4 చోట్ల బిజెపి అభ్యర్థులు పటిష్టంగా ఉండడం బారాసకు కలిసి వచ్చింది. బారాసా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలనుకునేవారు కాంగ్రెస్‌తో పాటు బిజెపి అభ్యర్థులు పటిష్టంగా ఉన్న చోట్ల బిజెపి అభ్యర్థులకు అధిక సంఖ్యలో ఓట్లు వేయడంతో బారాసా అభ్యర్థులు గెలుపుకు ప్లస్ పాయింట్‌గా మారింది. ధర్మపురి నియోజకవర్గ విషయంలో బిజెపి బలంగా లేకపోవడంతో ప్రభుత్వ వ్యతిరేకత ఓట్లన్ని కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్‌కు ఓటు వేశారు. అలాగే లక్ష్మణ్‌కుమార్ ధర్మపురి నియోజకవర్గ నుండి మూడుసార్లు ఓడిపోవడంతో ప్రజల నుండి సానుభూతి పొందారు. ప్రచారంలో సైతం తన ఓటములను గుర్తు చేస్తూ, ఒకసారి అవకాశం ఇవ్వాలని వేడుకుంటూ సానుభూతి పొందడంలో విజయం సాధించారు. అలాగే ప్రచార వాహనంలో 'గోసపడకే లచ్చన్న' అనే



పాట నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో తనకు సానుకూల ప్రభావం చూపించింది. ఆ పాట విని కొన్ని గ్రామాల్లో వృద్ధులు కంటతడి పెట్టుకున్నారు. లక్ష్మణ్‌కుమార్‌కు ద్వితీయ క్యాడర్ పెద్దగా లేకపోయినప్పటికీ ఉన్న కొంతమంది నాయకులతో పాటు కార్యకర్తలు తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డారు. మరి కొంతమంది ప్రచార ఖర్చులకు విరాళాలు సైతం అందించారు. బారాసా విషయానికి వస్తే చాలా మండలాల్లో ద్వితీయస్థాయి నాయకుల పట్ల చాలా వ్యతిరేకత ఉండడం, సదరు నాయకులు ప్రచారంలో చురుకుగా పాల్గొనడంతో బారాసకు మరింత వ్యతిరేక ప్రభావం చూపించింది. ఎన్నికల సమీపం ముందు దళితబంధు లబ్దిదారుల లిస్ట్ అవుట్ అవ్వడం, అందులో అనర్హులైన బారాస ప్రజాప్రతినిధులు పేర్లు ఉండటంతో దళిత వర్గానికి చెందిన ప్రజల నుండి చాలా గ్రామాల్లో వ్యతిరేకత రావడం, ధర్నాలు నిర్వహించడంతో వారంతా ఓట్ల సమయంలో కాంగ్రెస్ వైపు మొగ్గ చూపినట్లు తెలుస్తుంది. సోషల్ మీడియా ప్రభావం సైతం లక్ష్మణ్‌కుమార్‌కు కలిసివచ్చినట్లు తెలుస్తుంది. కొందరు ఫేక్ ఐడీలతో బారాస నాయకులు అవినీతికి పాల్పడినట్లు, వాటి వివరాలను మెన్షన్‌చేస్తూ, పోస్టులు చేయడం అధికార పార్టీకి వ్యతిరేక ప్రభావం చూపించినట్లు స్థానికులు చర్చించుకున్నారు. అలాగే లక్ష్మణ ్కుమార్ గత మూడుసార్లుగా ఓడిపోయి నప్పటికీ, ప్రతిపక్ష పాత్రలో ప్రజా సమస్యల పట్లపోరాటం చేస్తూ, ప్రజల వెంట ఉండడం సైతం తన గెలుపుకు అనుకూలించింది. ఏదేమైనా ధర్మపురి నియోజకవర్గం నుండి లక్ష్మణ్‌కుమార్ మొదటిసారి విజయం సాధించడమే కాకుండా రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో లక్ష్మణ్‌కుమార్‌తో పాటు కాంగ్రెస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# సమస్యల తోరణం..!

**- నూతన ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతోంది! -**

**ఆ ఎమ్మెల్యే మరిచాడు.. ఈ ఎమ్మెల్యే తీర్చుతాడా!?**

పరకాల- ప్రభాతవార్త:

పరకాల సెగ్మెంట్ బరిలో వచ్చిన నూతన ఎమ్మెల్యే నర్సంపేట నియోజకవర్గంలో మూడు సార్లు విజయం సాధించాడు. నాలుగో దశలో పరకాల ఎమ్మెల్యేగా గెలుపు సాధించిన ఆయకు గత ఎమ్మెల్యే మిగిల్చిన సమస్యల స్వాగతం పలుకుతున్నాయి. ఇక్కడ ప్రధానంగా లోతట్టు ప్రాంతాల వాసుల సమస్య, అలాగే పరకాల బస్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్, బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో సైడు కాల్వలు లేకపోవడం కొన్ని కాలనీలలో రోడ్ల సౌకర్యం లేకపోవడం గమనార్హం. పదేళ్ల కాలం నుంచి మొరపెట్టుకున్న లోతట్టు ప్రాంతవాసుల గోడు వినడాయే ఎమ్మెల్యే! పరకాల పురపాలక సంఘం పరిధిలో సైడు కాల్వలు అధ్వానం ఏందీ చెత్త ఆ ఇంటి ముందే. ఇది బిఆర్ఎస్ ఏకగ్రీవ అభ్యర్థుల తీరు. ఏనాడు వార్డు సమస్యలను తెలుసుకోవడానికి కౌన్సిలర్లు రారు. అధికారం మనదే అనే అహంకారం ప్రతి కౌన్సిలర్ వార్డుకు రూ. 20లక్షలఉ వచ్చిన ఖర్చు చేసిన దాఖలాలు లేవు.

### సుందరీకరణ ఏదీ?

పరకాల పట్టణానికి సుందీరకరణ పేరుతో పదేళ్లుగా ఊరిస్తూ వస్తున్నారు. పరకాల సుందరీకరణలో భాగంగా పరకాల పురపాలక సంఘం పరిధిలోని అంబేద్కర్ సెంటర్ వెళ్లంపల్లి రహదారిలో మొగుళ్లపల్లి క్రాస్ రోడ్డు వద్ద జంక్షన్‌లతో పాటు పరకాల బస్టేషన్ సెంటర్ వద్ద జెంక్షన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే ఆ ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఉన్నందున పరకాల సౌందర్యాన్ని మరిచిపోయాడనే ఆరోపణలు ఎమ్మెల్యేపై ఉన్నాయి.

### వెల్లంపల్లి రోడ్డులో షాపింగ్ కాంప్లెక్స్ ఏదీ?

పదేళ్ల కాలంలో వెల్లంపల్లి రహదారిలో షాపింగ్ కాంప్లెక్స్ పూర్తి కాదా? సెకండ్ ఎమ్మెల్యేగా వ్యవహరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పటికి చేయకుండా అడ్డుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఆ ప్రాంతంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆనాటి సంబంధిత అర్హులకు అందించాలని కోరుతున్నారు. అలాగే పరకాల పట్టణంలో రోడ్డు వెడల్పు చేసిన పాత్‌వేలు లేవు. పరకాల నుంచి వెల్లంపల్లి, హైదరాబాద్ రహదారిలో పాత్‌వేలు ఏర్పాటు చేయకపోవడం పట్ల ఎమ్మెల్యేపై జనం ఆగ్రహం వెలిబుచ్చుతున్నారు.

## జగిత్యాల వార్త



# బుగ్గారం మండల ప్రజలకు రుణపడి ఉంటాం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్**

బుగ్గారం, ప్రభాతవార్త :



బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బుగ్గారం మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షుడు వేముల సుభాష్ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను గెలిపించిన బుగ్గారం మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయి ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ నిత్యం ప్రజల వెంట ఉండి ప్రజా సమస్యలపై పోరాడి ఈరోజు ప్రజాక్షేత్రంలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వారికి ఈ సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఎన్నో ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు వాటికి తలొగ్గకుండా కాంగ్రెస్‌పార్టీ వెంట ఉండి మార్పు కోరుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ అంటేనే సామాన్యుల పార్టీ అని నిరూపించారని ఈ సందర్బంగా కొనియాడారు. కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అదే విధంగా ప్రతిపక్షాలు నిర్మాణాత్మక మైన సూచనలు ఇస్తే వాటిని స్వీకరిస్తామని ప్రజలు బాగోగుల కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కష్టపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యాక్షుడు నగునూరి నర్సగౌడ్, యూత్ అధ్యక్షుడు బీర్‌పూర్ తిరుపతి, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సికిరి అంజిత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగా శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడేపు లింగన్న, బుగ్గారం పట్టణ యూత్ అధ్యక్షుడు నర్సగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగన్న, హైమత్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసిన నాయకులు,కార్యకర్తలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మోతె రోడ్డులో సార్వత్రిక ఎన్నికల్లో జగిత్యాల బిఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవా చేస్తా

- ఏ సమస్యలు ఉన్న నేరుగా కలవండి
- చొప్పదండి ప్రజలను నేనెప్పుడు మర్చిపోను
- అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తా..
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి శాసనసభ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి నన్ను భారీ మెజార్టీతో గెలిపించినందుకు చొప్పదండి ప్రజలకు నేను ఎప్పుడు రుణపడి ఉండి, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవలో మమేకం అవుతానని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న నేరుగా కలిసి మాట్లాడవచ్చని వారి సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు అర్హులందరికి చేరేలా ప్రత్యేక శ్రద్దను చూపుతానని అన్నారు. నియోజకవర్గం లోని అధికారులు జిల్లా అధికారుల సహకారంతో ప్రజాభివృద్దికి శ్రీకారం చుడుతానని అన్నారు. అన్ని మండలాల గ్రామాల నుండి నాకు అధిక మేజార్టీని ప్రజలు కట్టబెట్టారని నాపై నమ్మకం ఉంచి అధికారం కల్పించినందుకు ప్రజలందరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులోనే ఉంటానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు, మహిళలకు అన్ని సామాజిక వర్గాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాబలం ముందు బోల్తాపడిన ధనబలం

చెన్నారావుపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికల్లో దొంతి ప్రజాబలం ముందు పెద్ది ధనబలం బోల్తాపడిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. చెన్నారావుపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోపాల్‌నాయక్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన దొంతి మాధవరెడ్డి రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేగా దొంతి గెలుపుకు సమకరించిన నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు, యువకులకు, మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. సొంత మండలంలో దొంతి సుమారు ఐదు వేల మెజార్టీ వచ్చిందన్నారు. గతంలో స్వాతంత్ర్య అభ్యర్థిగా గెలిచినప్పటికి తిరిగి కాంగ్రెస్ పార్టీలోనే చేరాడన్నారు. ఇలాంటి దొంతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వెన్నంటే ఉంటాడన్నారు. పార్టీ కోసం పనిచేసే దొంతికి రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలన్నారు. కాగా అసెంబ్లీ ఎన్నికల గెలుపు స్పూర్తితో మండలంలో పార్టీని మరింత భలోపేతం చేస్తామన్నారు. వచ్చే ఎలాంటి ఎన్నికలైనా తాము ధైర్యంగా ఎదుర్కొని గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్య, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్, నాయకులు ఆవుల రాములు, అమిరోద్దిన్, పోలెపెల్లి బిక్షపతి, కుండె కుమారస్వామి, తొగరు చెన్నారెడ్డి, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## మానవ బాలల అక్రమ రవాణాను నిర్మూలించాలి

నెక్కొండ, డిసెంబర్ 4, ప్రభాతవార్త

మానవ, బాలల అక్రమ రవాణా, బాల్యవివాహాల నిర్మూలించాలని ఎఫ్ఎంఎం సంస్థ మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నవత ఆటో యూనియన్ ఆటో అడ్డాల, అంగన్వాడీ సెంటర్‌లో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో మానవ, బాలల, అక్రమ రవాణా, బాల్యవివాహాల నిర్మూలనపైన కరపత్రాలు, వాల్ పోస్టర్స్ ద్వారా ప్రచార అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సంస్థ మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రయాణికులను ఆటోలలో వారి వారి గమ్యస్థానాలకు చేర్చే క్రమంలో ఆడపిల్లలు, మహిళలు ఎవరైనా అక్రమ రవాణాకు గురయ్యే అవకాశం ఉంటే పోలీస్ 100, చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమచారం అందించి సహాయం తీసుకొని వారి రక్షణ కొరకు ఆటో డ్రైవర్స్ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మోడెం సురేష్, ఆటో డ్రైవర్స్, అంగన్వాడీ టీచర్ రాపాక మంజుల, ఆయా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## శ్రీధర్‌బాబును భారీ మెజారిటీతో గెలిపించిన ముత్తారం మండల ప్రజలకు కృతజ్ఞతలు

- కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును భారీ మెజారిటీతో గెలిపించినందుకు ముత్తారం మండల ప్రజలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం అహర్నిషలు కృషి చేస్తున్న శ్రీధర్‌బాబును 5వ సారి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ఆయన మండల ప్రజలకు పేరుపేరునా పాదాభివందనం తెలిపారు. రానున్నరోజుల్లో మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నాయకత్వంలో మరింత అభివృద్ది చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేగాకుండా ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు గెలుపు కోసం అహర్నిషలు పని చేసిన కార్యకర్తలకు సైతం ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే విజ్జన్నను సన్మానించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా రియల్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెగడ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావును ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన శాసన సభ్యులు విజయ రమణా రావును కలిసి గజమాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. రియల్టర్ల సమస్యలు వివరించారు. రియల్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇక్కడ రియల్టర్లు రేగుంట అశోక్ గౌడ్ తదితరులున్నారు.

## కష్టపడి గెలిపించిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు..

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలో రెండు చోట్ల కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని అందుకు కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి తెలిపారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు.

# చొప్పదండి వార్త



## ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పక్కా అమలు చేస్తుంది

- మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీలను పక్కా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యంను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించడంతో ఆయన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వంపై విరక్తి చెందిన ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని కాంగ్రెస్ హయంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలి అప్పులు చేశారని, కాళేశ్వరం ప్రాజెక్టుతో నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని మూలవాగులో సోమవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. మృతుడు నీలి రంగు చొక్కా ధరించి ఉన్నాడని, మృతదేహానికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే వేములవాడ పోలీస్ స్టేషన్‌లో కలవాలని సిఐ కరుణాకర్ తెలిపారు.

## అవినీతి పాలనకు అంతమొందించిన ప్రజలు

- డాక్టర్ గుండాల మదన్‌కుమార్


నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త

పది సంవత్సరాల నుండి తెలంగాణలో అస్తవ్యస్తమైన పరిపాలన చేసిన కేసీఆర్‌ను గద్దెదించిన తెలంగాణ ప్రజలకు నర్సంపేట బహుజన బందువులకు డాక్టర్ గుండాల మదన్‌కుమార్(బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి) కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు గనుక కేసీఆర్‌ను గద్దెదించకపోతే తెలంగాణ రాష్ట్రం ఎంతో నష్టపోయేదని, ఇంకా లక్షల కోట్ల అప్పు భారం పెరిగేదని దాన్ని నివారించడానికి నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, మేధావులు, విద్యార్థులు, బహుజన సంఘాల కుల సంఘాలు అందరు కలిసి కేసీఆర్‌ను ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించినందుకు ప్రజలకు అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పరిపాలనలో ప్రజల నుంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బుర్రి సాగర్, గజ్జి దయాకర్, మాసాని రమేష్, జిల్లా జనరల్ సెక్రటరీ ప్రసంగి, స్వప్న, చందు, రవీందర్, జాన్, తదితరులు పాల్గొన్నారు.



# కనగర్తిలో వృద్ధురాలి దారుణ హత్య..

జమ్మికుంట, ప్రభాత వార్త:







ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన మట్ట లచ్చవ్వ (70) అనే వృద్ధురాలు దారుణ హత్యకు గురైంది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన ప్రకారం ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన మట్ట లచ్చవ్వ (70) అనే వృద్ధురాలు సోమవారం సాయంత్రం తమ ఇంటి ముందు గద్దెపై కూర్చోని ఉండగా అదే గ్రామానికి చెందిన రామంచ కుమార్ (30) అనే వ్యక్తి ఆకస్మాత్తుగా ఆమెపై కత్తితో దాడి చేసి పొట్ట భాగంలో మూడుచోట్ల విచక్షణారహితంగా పొడిచి హత్య చేశాడు. చుట్టుపక్కల వారు గమనించి అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిని కత్తితో బెదిరించి కండ్లలో కారంపొడి చల్లినట్లు తెలిపారు. గ్రామస్థులు హత్య చేసిన వ్యక్తిని పట్టుకుని గ్రామపంచాయతీ వద్ద బంధించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. లచ్చవ్వను హుటాహుటినా జమ్మికుంటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలి శవాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించి పంచనామా చేశారు. హత్య చేసిన వ్యక్తిని ఇల్లందకుంట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# హుజూరాబాద్ వార్త



## మల్లిఖార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఈ ప్రాంత ప్రజలకు కోరిన కోరికలు తీర్చే జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని ధర్మారం గ్రామంలోని శ్రీ దుబ్బ మల్లిఖార్జున దేవస్థానంలో సోమవారం ఉదయం నాలుగు గంటలకు ఒగ్గు పూజారులు పెద్ద పట్నం వేశారు. ఈ ప్రాంత పరిసర ప్రజలు వందలాదిగా తరలివచ్చి మల్లిఖార్జున స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ స్వామిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుస్తాడని భక్తులకు ఆపారా నమ్మకం. సోమవారం ఉదయం భక్తులు, ప్రజా ప్రతినిధులు స్వామిని దర్శించుకునేందుకు క్యూ కట్టారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని దుబ్బ మల్లన్న దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు కుటుంబ సభ్యులతో కలిసి దుబ్బ మల్లిఖార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఆదర్శనగర్ ప్రాంతానికి చెందిన గురుస్వామి ముదలా ౘర్ శ్రీనివాస్ 18వ సారి అయ్యప్ప స్వామి దీక్ష సందర్భంగా తన స్వగృహంలో శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు బ్రహ్మన్నగారి శంకర్ శర్మ వైధిక నిర్వాహణలో పంచామృతాభిషేకాలు, అభిషేకార్చనలు చేశారు. ఈ పడిపూజలో పెద్ద సంఖ్యలో అయ్యప్పస్వాములతో దివ్యపదునెట్టాంబడి నిర్వహించారు. అనంతరం కంటేశ్వర సేవా సమితి గురుస్వామి సాయిరాం గోపాల్ ఆధ్వర్యంలో స్వాములు గడెల రాజు, వెంకన్న, కోటేశ్వర్, లక్ష్మణ్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి దీక్షాపరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలి

**- మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవేందర్**

చెన్నారావుపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ కులస్తుడైన వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరిముదిరాజ్ బిఆర్ఎస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డిపై గెలుపొందారన్నారు. రాష్ట్రంలో ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. ఇందులో ఏకైకా ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీహరిముదిరాజ్‌కు మంత్రిగా అవకాశం ఇస్తే సముచిత న్యాయం లభిస్తుందన్నారు.

## ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా: పెద్ది

నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో నర్సంపేట ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ఇన్నేండ్లుగా నాతో నడిచిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటణ ద్వారా మాట్లాడుతూ నేను మీ మధ్య పుట్టి పెరిగిన వాడినని, సామాన్య రైతు కుటుంబం నుంచి ఈ స్థాయికి వచ్చానన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొచ్చాను, గొప్ప గొప్ప కార్యక్రమాలకు నర్సంపేట వేదిక అయిందన్నారు.

## తుది శ్వాస వరకు బిజెపిలోనే కొనసాగుతా

**- బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి**

గోదావరిఖని, ప్రభాతవార్త.




ఇక కాషాయ జెండాను వీడేది లేదని, తుది శ్వాస వరకు బిజెపిలోనే కొనసాగుతానని బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణలో జరిగే ఎన్నికలలో తమ పార్టీ ఓడినప్పటికీ 8 సీట్లు వచ్చాయని, ఓటింగ్ శాతం కూడా పెరిగిందని అన్నారు. నాలుగు రాష్ట్రాలకు గాను మూడు రాష్ట్రాల్లో తమ పార్టీ జయకేతనం ఎగురవేసిందని అన్నారు. అందుకు రాష్ట్రాల ప్రజలతోపాటు తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యేగా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్‌కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తామని, సమస్యలు పరిష్కరించని పక్షంలో ప్రజల పక్షాన నిలబడి నిలదీస్తామని తేల్చి చెప్పారు. రామగుండం నియోజక వర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేందుకు కృషి చేస్తామని అన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు వడ్డెపల్లి రాంచందర్, సుల్వ లక్ష్మీనర్సయ్య, కోమల మహేష్, కొండపర్తి సంజీవ్, జక్కుల నరహరి తదితరులున్నారు.

## సంజయ్ గెలుపుతో మొక్కులు తీర్చుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా డా.కల్వకుంట్ల సంజయ్ భారీ మెజార్టీతో గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ కనకసోమేశ్వర స్వామికి బిఆర్ఎస్ మహిళ కార్యకర్తలు సోమవారం తమ మొక్కును భక్తిశ్రద్దలతో చెల్లించుకున్నారు. కాగా స్వామి వారికి 11 కొబ్బరికాయలు కొడుతామని ఎన్నికల ముందు బిఆర్ఎస్ కార్యకర్తలు మొక్కుకొగా అట్టి మొక్కును చెల్లించుకున్నారు. బిఆర్ఎస్ మహిళ కార్యకర్తలు బొయ పద్మ, కొమ్ముల రాధలు పాల్గొన్నారు.



## శ్రీచైతన్యలో ప్రారంభమైన మెగా స్పోర్ట్స్ మీట్ 2కె23

తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:




మండలంలోని ఎల్ యం డీ కాలనీలో గల శ్రీచైతన్యఇంజనీరింగ్ కళాశాల డిసెంబర్ 4 నుండి 9వ తేది వరకు జరిగే మెగా స్పోర్ట్స్ మీట్ ను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వలన మానసిక ఉల్లాసం,శారీరక సౌష్టవాన్ని పోందవచ్చని అన్నారు.డైరెక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వలన పోటీతత్వం ,ఏకాగ్రతను విద్యార్థులు పెంపొందించుకోవచ్చని తెలిపారు,ప్రిన్సిపాల్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు,స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న విద్యార్థులకు అందరికి సర్టిఫికెట్స్ ,బహుమతులు అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అద్యాపకులు తదితరులు పాల్గోన్నారు

## నైతిక విజయం మాదే

**- పెద్దారపు రమేష్**

నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త

ఓట్లు సీట్లు అధికారం మా లక్ష్యం కాదని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఆ దిశలోనే పాలక పక్షాలు దోపిడి విధానాలపై ప్రలోభాలపై విస్తృత ప్రచారం నిర్వహించి, నైతికంగా విజయం సాధించామని ఎంసిపిఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.